# BBC LEARNING ENGLISH
# Essential English Conversation
## ఆహారం: మార్కెట్ వద్ద

**కల్యాణి**

హలో! బాగున్నారా? Essential English Conversation లకి స్వాగతం! ఇంగ్లీషులో మాట్లాడుకోవడానికి తప్పనిసరి ఐన విషయాలని మీరిక్కడ నేర్చుకుంటారు. నా పేరు కల్యాణి. Market లోకి వెళ్లి మీకు కావలసిన ఆహారం కొనుక్కోడం ఎలాగో ఇప్పుడు నేర్చుకుందురు గాని.

ఇదిగో ... ఈ వ్యక్తి ఆలుగడ్డలు కొంటున్నాడు, ఒకసారి విని చూడండి.

**Dan**
How can I help you?

**Lisa**
Hi, can I have a kilo of potatoes?

**Dan**
Here you are. That's £1.00.

**కల్యాణి**

కాస్త కష్టంగా ఉందా ... మరేం పర్లేదు, దాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి చూద్దాం ఉండండి ...
మొట్టమొదట దుకాణదారు తన customerతో ఏమన్నాడు. ఏవిధంగా సహాయపడగలనో చెప్పండి, 'How can I help you?' అన్నాడు. సాధారణంగా - shopల్లోనూ, restaurantలలోనూ, ఇంకా market లోనూ – మీకేం కావాలో చెప్పమని – ఇలాగే అడుగుతారు. విని మీరూ అనండి.

How can I help you?

**కల్యాణి**

అప్పుడు customer ఒక 'kilo' ఆలుగడ్డలు, a kilo of 'potatoes' కావాలంది. విని మీరూ అనండి.

Hi, can I have a kilo of potatoes?


© British Broadcasting Corporation 2017

**కల్యాణి**

అలాగే మీరు - ఉల్లిపాయలు 'onions', టమాటాలు 'tomatoes' వంటి కూరగాయలు,'vegetables' కావాలని కూడా అడగొచ్చు. విని మీరూ అనండి.

Can I have a kilo of onions?

Can I have a kilo of tomatoes?

**కల్యాణి**

నారింజ 'oranges', అరటిపళ్లు 'bananas' వంటి పళ్లు 'fruit' కావాలంటే ఇలా అడగొచ్చు. విని మీరూ అనండి.

Can I have a kilo of oranges?

Can I have two kilos of bananas?

**కల్యాణి**

బియ్యం 'rice', పిండి 'flour' కోసం ఇలా అడగవచ్చు. విని మీరూ అనండి.
Can I have a kilo of rice?

Can I have a kilo of flour?

**కల్యాణి**

దుకాణదారు తన customerకి ఆలుగడ్డలు ఇచ్చి, ఇదిగోనండీ, 'here you are' అన్నాడు. ఎవరికైనా ఏదైనా ఇచ్చాక అలా అంటాం. విని మీరూ అనండి.
Here you are.

**కల్యాణి**

తర్వాత అతను దాని ఖరీదు '£1.00' అని చెప్పాడు.
That's £1.00

**కల్యాణి**

ఇదిగో, ఇక్కడ వీళ్లు కూడా market లోకి వెళ్లి మీకు కావలసిన ఆహారం కొనుక్కుంటున్నారు. వినీ, మీరెలా అన్నారో గుర్తు చేసుకోండి.

Justin గొర్రెమాంసం, 'lamb' కొంటున్నాడు.

How can I help you?
Hi, can I have two kilos of lamb?
Here you are. That's £15.00


© British Broadcasting Corporation 2018

ఇప్పుడు మిరపకాయలు ‘peppers’ కొంటున్నాడు.

How can I help you?
Hi, can I have a kilo of peppers?
Here you are. That’s £2.50

**కల్యాణి**

మళ్లీ చేసి చూద్దామా**?** ఇప్పుడు ఈ ఇంగ్లీష్ వాక్యాల్ని విన్నాక మీరూ అనండి.

How can I help you?

Can I have a kilo of potatoes?
Here you are.

That’s £1.00

**కల్యాణి**

సరే! ఈ ఇంగ్లీష్‌ని మీరెంత బాగా గుర్తు పెట్టుకున్నారో చూద్దాం! ఏదీ, ఈ తెలుగు వాక్యాల్ని ఇంగ్లీష్‌లో అనండి.

మీకేం కావాలండి?

How can I help you?

నాకొక కిలో ఆలుగడ్డలు ఇవ్వగలవా?

Can I have a kilo of potatoes?

ఇదిగోనండీ.

Here you are.

అది £1.00 అయింది.

That’s £1.00

**కల్యాణి**

Fantastic - మీకు market లో ఆహారం కొనేటప్పుడు ఏం మాట్లాడాలో తెలిసింది కదా. మరి దుకాణదారు అడుగుతున్నాడు, మీకేం కావాలో చెప్పండి.

How can I help you?

Here you are. That’s £1.00

**కల్యాణి**

----ఇప్పుడు పూర్తిగా మరోసారి విని మీ జవాబులు సరి చూసుకోండి.

**Dan**


© British Broadcasting Corporation 2018

How can I help you?

**Lisa**
Hi, can I have a kilo of potatoes?

**Dan**
Here you are. That's £1.00.

**కల్యాణి**

Well done! మీరిప్పుడు marketలో మీకు కావలసిన ఆహారాన్ని కొనగలరు, in English. Remember to practice what you've learnt. ఇక మిత్రులతో కలిసి ఈ ఇంగ్లీష్ అభ్యాసం చేస్తూ ఉండండి. మరిన్ని విషయాల్ని తెలుసుకోడానికి Essential English Conversation లలో మమ్మల్ని మళ్లీ కలవండి. Bye!


© British Broadcasting Corporation 2018